—యమ్.జయశ్రీ

# లవ్ ట్రా(ప్)క్

## డోంట్ వర్రీ ఎబౌట్ 'బాస్'

వ్యాపారరీత్యా ఫారిన్ టూర్ వెళ్ళిన 'రావ్' ఆరోజే తిరిగి వస్తున్నారు.

ఆఫీస్ స్టాఫ్‌ల్లోని ముఖ్యులు కొందరు ఎయిర్‌పోర్టుకెళ్ళి ఘనంగా స్వాగతం చెప్పారు.

రావ్‌గారి కళ్ళు ఎవరికోసమో ఆత్రంగా వెదుకుతున్నాయి.

ఊహూ... రాలేదు... బహుశా... ఆఫీసులో ఎదురు చూస్తుండవచ్చు!


ఎయిర్‌పోర్ట్ నుంచి ఇంటికి వెళ్ళకుండా నేరుగా ఆఫీసుకే వచ్చారు రావ్!

తన ఛాంబర్ వెళ్ళగానే తన పి.ఎ 'షాలిని'ని పిలిచారు.

'హల్లో... షాలినీ... హౌ ఆర్ యూ?...'

"ఫైన్ సార్... వాటెబౌట్ యూ?" షేక్‌హ్యాండ్ ఇస్తూ అడిగింది షాలిని.

"షాలినీ... నువ్వు ఎయిర్‌పోర్ట్‌కెందుకు రాలేదు — నీ కోసం నేను ఎంతగా ఎదురుచూశానూ"



"నాకు తెలుసు మీరు ఎదురుచూస్తారని, ఎందుకు రాలేదో నిజం చెప్పమంటారా? ఇంకా షాలిని చేయి రావ్ చేతుల్లోనే ఉంది.

"నిజం... చెప్పు"

"ఎయిర్ పోర్ట్‌లో అయితే మిగతా స్టాఫ్ అందరిముందు నేను పరాయిదానిలా నిలబడాల్సిందే" — రెండు నెలల తర్వాత తిరిగొచ్చిన మికు కనీసం చెయ్యికూడా కలపకుండా దూరంగా నిలబడగలిగే శక్తి నాకు లేదు" నవ్వుతూ చెబుతోంది షాలిని.

"ఓ... మై స్వీట్ నాటీ గర్ల్... ఆ... నీకోసం ఏం తెచ్చానో చూడు" అంటూ ఒక బ్రీఫ్‌కేస్ తెరచి చూపించాడు 'రావ్'.

బ్రీఫ్ నిండా చీరలు — ఒక లేడీస్ వాచ్ ఒక నైస్ పర్స్, చైన్, ఇంటిమేట్స్.

"ఓష్... ఇవన్నీ నాకేనా?" షాలిని కళ్ళు మెరిశాయి.

"యస్... ఫర్ యూ... షాలినీ నేను అక్కడ టూర్‌లో ఉన్నా నా ఆలోచనలు మాత్రం ఇక్కడే ఉన్నాయి... నీ నవ్వు... నీ మాటలు... నీ అందం... పదే పదే గుర్తొచ్చాయి. క్రింది పెదవి కొరుకుతూ నవ్వుతూ 'రావ్' చెప్పే కబుర్లు వింటోంది షాలిని.

* * *

చూశావా... మురళీ... ఇవన్నీ మా బాస్ ఫారిన్‌నుంచి నాకోసం తెచ్చారు. బ్రీఫ్ ఓపెన్ చేసి చూపించింది షాలిని.

ఒక్క క్షణం చూసి వెంటనే తల పక్కకు తిప్పాడు మురళీ.

మురళీ... అలా జెలసీగా ఫీలవుకు... మా బాస్‌ని నువ్వు చూళ్ళేదుగా. ఆయన వయసు అరవై మించి ఉంటుంది. కాస్త నవ్వుతూ మాట్లాడితే చాలు... మనిషంతా కదిలిపోతాడు. హోప్‌లెస్ ఫెలో! ఆ... నీ జాబ్ గురించి అడిగాను... మా కంపెనీలోనే ఏదో ఒక వేకెన్సీ క్రియేట్ చేసి మరీ నిన్ను తీసుకొంటానన్నారు" నవ్వుతూ చెబుతోంది షాలిని.

*